ఆదివారం । తెలంగాణ
07 జూన్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

అబ్దుల్లాను పరామర్శించిన టీజేఎస్ నేతలు

వనపర్తి ప్రతినిధి, జూన్ 6 (నినాదం)

వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో అబ్దుల్లా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు యం.ఎ.ఖాదర్ పాష తదితరులు శనివారం వారి నివాసంలో అబ్దుల్లాను పరామర్శించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పర్సనల్ పీఏ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అబ్దుల్లా (ఆనంద్) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఈ సందర్భంగా అబ్దుల్లాను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పార్టీ తరఫున ధైర్యాన్ని నింపారు. అదేవిధంగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఫోన్ ద్వారా ఆయనను పరామర్శించారు. అబ్దుల్లా ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు రతన్ నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ పదవి ఎస్సీ వర్గానికి కేటాయించాలి

మాచన్‌పల్లి రామచందర్

చేవెళ్ల జూన్ 06(నినాదం):

చేవెళ్ల కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సమతా సైనిక దళ్ నాయకుడు మాచన్‌పల్లి రామ చందర్ కోరారు. శనివారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ... చైర్మన్ పదవి జనరల్ వర్గానికి కేటాయించిన నేపథ్యంలో వైస్ చైర్మన్ పదవిని ఈసారి ఎస్సీ వర్గానికి ఇవ్వాలని అన్నారు. అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించినప్పుడే సామాజిక సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొంటూ, అణగారిన వర్గాలకు నాయకత్వ అవకాశాలు కల్పించేలా ప్రజాప్రతి నిధులు, సభ్యులు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

చేవెళ్ల జూన్ 06 (నినాదం):

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఎఫ్ ఓ అన్నారు.. శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రం స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకులో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదల పై అవగాహన ప్రత్యక్ష ప్రయోగం డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ ఎస్ ఎఫ్ ఓ రవీందర్ రెడ్డి, ఫైర్ ఫైటర్ గోపాల్, శివుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డిఓ షర్మిల

కరీంనగర్, జూన్ 6(నినాదం)

కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కాగా, అదే రోజు కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన షర్మిలకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

వర్షాకాల ఏర్పాట్లపై అవగాహన

కాటారం, జూన్ 06(నినాదం):

మండలంలోని ధన్వాడ, గుమ్మళ్లపల్లి, ధర్మసాగర్, ఒడిపిలవంచ, వీరాపూర్, జాదరావుపేట గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీటి సరఫరా మెరుగుదల, మొక్కల పెంపకం, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), జనగణన కార్యక్రమాల ప్రాధాన్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అధికారులు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, మండల వైద్యాధికారి మౌనిక, వ్యవసాయ అధికారి పూర్ణిమ, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వెల్దుర్తి, మాసాయిపేట జూన్ 06 (నినాదం):

మాసాయిపేట మండలంలో మెదక్ జిల్లా మాజీ ఎంపీ, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి బీఆర్ఎస్ శ్రేణులు పండగ వాతావరణంలగా చేసుకోవడం జరింగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు మోహన్ రాథోడ్, స్వాతి శ్రీనివాస్, సంతోషి సిద్ది రెడ్డి, మాసాయిపేట్ మండల సీనియర్ నాయకులు నాగరాజు, డైరెక్టర్ సిద్ధరాములు, జైత్రం తండా సర్పంచ్ సుభాష్ నాయక్, పోతన్ పల్లి ఉప సర్పంచ్ స్వామి, బాబాయాదవ్, సత్తయ్య, శివ నాయక్, చాకలి సత్తయ్య, ప్రభాకర్, చందర్ మరియు తదితరులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డగోలు ధరలతో ప్రజలపై భారీ భారం

- భూముల మార్కెట్ విలువల పెంపుపై ఆగ్రహం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారం /గుమ్మడిదల 06(నినాదం)

రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను అమాంతం పెంచి ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సీజీఆర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని భూముల మార్కెట్ విలువలను 25 శాతం నుంచి 100 శాతం వరకు పెంచడం దారుణమని మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఇంత భారీ పెంపు చేపట్టడం ప్రజలను ఇబ్బందులకు గురిచేయ డమేనని పేర్కొన్నారు. భూముల కొనుగోలు, విక్ర యాలతో పాటు రిజిస్ట్రేషన్లపై కూడా అదనపు భారం పడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం మరింత కష్టతరంగా మారుతుందని, రైతులు భూముల కొనుగోళ్ల విష యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరా లను పక్కన పెట్టి ప్రభుత్వ ఆదా యం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపి స్తోందని ఆరోపిం చారు. ప్రజ లకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం కొత్త భారాలు మోపడం సమంజసం కాదని పేర్కొన్నారు. భూముల మార్కెట్ విలువల పెంపు నిర్ణయా న్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బక్రీదు వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చెల్లించాలి

ఖమ్మం, జూన్ 06(నినాదం):

బక్రీదు పండుగ కంటే నెలరోజుల ముందు నుండి పండితాపురం పశువుల సంతలో కామేపల్లి ఎస్సై గారి మౌఖిక ఆదేశాల మేరకు సంతలో పోలీసులు స్వయంగా దగ్గర ఉండి పశువుల అమ్మకాలు కొనుగోలు జరగనివ్వలేదు. వారు గోవులను అమ్మకాలు కొనుగోలు జరిగినట్లయితే కేసులు పెడతామని బెదిరించడంతో వ్యాపారస్తులు రైతులు సంతకు రాకపోవడం వలన గోవుల తో పాటు ఎద్దు బర్రెలు దూడలు కూడా కేసులు పెడతారేమోనని భయం చేత ఎవరు కూడా సంతకు తీసుకొని రాలేదని, దీనివలన నిరుద్యోగులమైన నాతోపాటు సంతను తీసుకున్న గిరిజనలు గిరిజ నేతరులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. సంతను బహిరంగ వేలం నిర్వహించేటప్పుడు బక్రీదుకు పశువుల అమ్మకాలు కొనుగోళ్లపై అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదని, అనూహ్యంగా ఇప్పటికిప్పుడు అలా చేయడం వలన నాలుగు వారాలపాటు పశువులు అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఉండటం వలన నష్టం జరిగిందని ఈ విషయాన్ని

అధికారులు, గ్రామపంచాయతీ వారు సహృదయంతో ఆలోచించి నష్టాన్ని పూడ్చగలరని సంత కాంట్రాక్టర్ భూక్య వీరన్న సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్, డిపిఓ, పశుసంవర్ధక శాఖ జెడి, ఎండిఓ , కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ తదితర అధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని అక్రమ రవాణా జరుగుతున్న పశువులను తీసుకొచ్చి సంత ఆవరణలో కట్టి వేయడం వలన ఇంకా వ్యాపారస్తులు రైతులు ఆందోళన చెందుతూ అమ్మకాలు, కొనుగోళ్లు జరిగితే మా పశువుల్ని కూడా కట్టివేస్తారని భయం చేత ఎవరూ రావడం లేదని వీరన్న తెలిపారు. దయచేసి ఆ పశువులను కూడా ఎక్కడికైనా మార్పించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాదు, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య, ధరావత్ హరిచంద్ర, గుగులోతు రవి, మొగిలి శ్రీను, ఎస్.కె రబ్బానీ పాషా, చల్ల మల్లయ్య, తురక బిక్షం, రాములు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ 11వ వార్డులో ఘనంగా వార్డు సభ

- ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం
- కౌన్సిలర్ పూదరి వరప్రసాద్
- ముఖ్య అతిథులుగా హాజరైన కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ

హుస్నాబాద్, జూన్ 6:(నినాదం)

హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని స్థానిక ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇళ్లలో తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. వార్డులో రోడ్డు వెంబడి ఉన్న మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న వర్షాకాలాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంట్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ ముఖ్య అతిథులుగా హాజరై, కౌన్సిలర్‌తో కలిసి వార్డులో మొక్కలు నాటారు. ఈ వార్డు సభలో పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ శారద, శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవ కమిటీ డైరెక్టర్ గట్టు సాయికృష్ణ, జవాన్ శ్రీకాంత్, ప్రభాకర్, ఆర్పీలు స్వర్ణలత, శారద, సృజన, రజిత, సరళ, ఆశా వర్కర్లతో పాటు 11వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

వైరా జూన్ 6 (నినాదం):

లైన్స్ క్లబ్ సభ్యులు తమ జీవితాలలో ప్రత్యేకమైన రోజులలో వేడుకలను అనవసర ఆర్భాటాలకు పోయి వృధా ఖర్చులు పెట్టకుండా ఆయా సందర్భాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్ మిట్టపల్లి శ్రీనివాసరావు అభిప్రాయ పడ్డారు. వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్, లైన్స్ క్లబ్ వైరా డివిజన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, దుర్గాప్రసాద్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శనివారం పాత బస్టాండ్ సెంటర్లో బాటసారిలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి లైన్స్ క్లబ్ సభ్యుడు తమ దైనందిన జీవితంలో తమ కళ్ళముందు జరుగుతున్న సేవా కార్యక్రమాలను తమదిగా భావించి

పాల్గొనాలని, తోచిన విధంగా సహాయ సహకారాలను అందించాలని సూచించారు. తొలుత స్థానిక వినాయక మందిరంలో కేక్ కట్ చేసి సునీత దంపతులకు లైన్స్ క్లబ్ సభ్యులు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ వైరా పట్టణ అధ్యక్షులు కొల్లా రాంబాబు, ఉపాధ్యక్షులు రంగా సత్యనారాయణ, కోశాధికారి గద్దె నీరజ, నల్లమోతు లక్ష్మీనారాయణ,పుప్పాల అనంతరామయ్య, మాదినేని లక్ష్మణరావు,నాగరాణి దంపతులు, రాయపూడి రజని, మిట్టపల్లి సంధ్య, మాదినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు...

కోదాడ,జూన్ 6(నినాదం):

కోదాడ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ పట్టణ 11వ వార్డులో గ్రామసభ నిర్వహించారు. చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు గ్రామసభలు వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, వైస్ ఛైర్‌పర్సన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోదాడ మండలంలో...

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కోదాడ మండలంలోని అడ్లూరు, తొగర్రాయి, గుడిబండ, అలవాలపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ప్రజల

భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అవసరాలపై చర్చించారు.

అనంతగిరిలో...

అనంతగిరి మండలంలోని వసంతాపురం, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, వెంకట్రాంపురం గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ముక్తేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ రాజన్నకు ఘన సన్మానం

జమ్మికుంట, జూన్ 6 (నినాదం)

కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ గా నియమించబడ్డ హుజరాబాద్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ తాటిపల్లి రాజన్న ను హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. అతి పెద్ద పుణ్యక్షేత్రమైన కాలేశ్వరంలోని శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ గా నిస్వార్థ సేవకుడు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి ప్రదాత తాటిపల్లి రాజన్నను రాష్ట్ర ప్రభుత్వం ఆలయ డైరెక్టర్ గా నియమించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. నిజాయితీగా నిబద్ధతతో సంఘం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన రాజన్నకు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఒక ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు ఈ అవకా శం కల్పించిందుకు సంతోషంగా ఉందని రాజన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పట్ట ణ గౌరవ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గందే శ్రీనివాస్ అధ్యక్షులు హరిశం కర్ నూక శ్రీనివాస్ చందా గాంధీ గర్రెపల్లి శ్రీనివాస్ బల్లు పున్నం పుల్లూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, జూన్ 06(నినాదం):

ఖమ్మం నగరంలోని గిరి ప్రసాద్ భవనం నందు భారతీయ కమ్యూనిస్టు పార్టీ రఘునాథపాలెం మండలం కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యులుగా పుటాని తండ గ్రామపంచాయతీకి చెందిన కామ్రేడ్ బానోతు నాగేశ్వరరావు మరియు కెసిఆర్ నగర్ గ్రామానికి చెందిన కామ్రేడ్ నాదెండ్ల పుల్లయ్యలను సిపిఐ జిల్లా, మండల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా పార్టీ విస్తరింప చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ జిల్లా మండల నాయకులు మండల కమిటీలో తీసుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో సమస్యలు మా దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు సమస్యలపై రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర టూరిజం ఛైర్మన్‌గా జయరామయ్య

పెబ్బేరు, జూన్ 06 (నినాదం):

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర టూరిజం ఛైర్మన్‌గా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన పుప్పాల జయరామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జయరామయ్య దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పెబ్బేరు పట్టణానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయి కీలక పదవికి ఎంపిక కావడం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. జయరామయ్య సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘం, మహిళా సంఘం ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్‌పై మంటల్లో దగ్ధమైన గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ కారు

జిన్నారం 06(నినాదం న్యూస్)

జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణిస్తున్న గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి కారును వెంటనే రోడ్డు పక్కకు ఆపి కిందకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. ప్రమాద సమయంలో కారులో ఉన్న డ్రైవర్ సురక్షితంగా బయటపడటంతో ప్రాణనష్టం తప్పింది. కారు దగ్ధానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సాంకేతిక లోపమా, ఇతర కారణాలా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఔటర్ రింగ్ రోడ్డుపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.

ఈ నెల 8న ఈ-క్లాసెస్ యాప్" లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూన్ 6(నినాదం)

నిరుద్యోగ యువతకు నాణ్యమైన,ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ క్లాసురూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ -క్లాసెస్ యాప్ " లాంచ్ కార్యక్రమా న్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావు పేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఒక గొప్ప అవకాశమని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో నిర్వహించనున్న "రాకేష్ రెడ్డి ఈ -క్లాసెస్ యాప్ లాంచ్ ఆవేర్నెస్ ప్రోగ్రాం " కు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సాధన దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని, యాప్ ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.